Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 103 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం18-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు బ్రేక్..




గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని న్యాయస్థానం టీజీపీఎస్సీని ఆదేశించింది. విచారణ పూర్తయ్యే వరకు నియామక పత్రాలు ఇవ్వొద్దని పేర్కొంది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ మాత్రం కొనసాగించొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది.రాష్ట్రంలో గత కొంతకాలంగా గ్రూప్-1 పరీక్షల ఫలితాలపై తీవ్ర దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షల్లో చాలా మందికి ఒకే రకంగా మార్కులు రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు కీలక ఆరోపణలు కూడా చేశారు. గ్రూప్-1 పరీక్షల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ ఆరోపించారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం కాస్తా హైకోర్టుకు చేరడంతో గ్రూప్-1 నియామకాలకు బ్రేక్ పడింది.అయితే, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించవచ్చని టీజీపీఎస్సీకి తెలిపింది.కాగా, 2024 ఫిబ్రవరిలో 563 గ్రూప్ 1 పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. జూన్ లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా.. అక్టోబర్ లో మెయిన్స్ పరీక్షలు జరిగాయి. మార్చి 10న గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు ప్రకటించిన టిజిపిఎస్సి.. మార్చి 30న జనరల్ ర్యాంక్స్ విడుదల చేసింది.

# త్వరలో పెరగనున్న మద్యం ధరలు



తెలంగాణలో త్వరలో మద్యం ధరలు పెరగనున్నాయి. ఇటీవలే బీర్ల ధరలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇతర మద్యం ధరలను కూడా పెంచడానికి సిద్ధమవుతోంది. అయితే.సామాన్య ప్రజలు ఎక్కువగా తాగే 'చీప్ లిక్కర్' ధరలను మాత్రం పెంచే ఆలోచన లేదని తెలుస్తోంది. కేవలం అధిక ధర కలిగిన మద్యంపై స్వల్పంగా ధరలు పెరిగే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై ఎక్సైజ్ శాఖ అధికారులు లోతుగా చర్చిస్తున్నారు. మార్కెట్ ధరల ఆధారంగా ఈ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. మద్యం ధరలను పెంచడానికి రెండు లేదా మూడు రకాల ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఏ విధానాన్ని అమలు చేస్తే ఎంత అదనపు ఆదాయం వస్తుందన్న వివరాలను కూడా ఈ నివేదికలో స్పష్టంగా తెలియజేయనున్నట్టుగా సమాచారం. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటుంది. బాటిల్ రేటు ఐదు వందల రూపాయల కంటే ఎక్కువ ఉన్న లిక్కర్పై కనీసం 10 నుంచి 15 శాతం అదనంగా ధరలు పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు 30 వేల కోట్లకు

మిగతా 2లో

## 2026 నాటికి నక్సలిజం ఇక చరిత్ర

-హోంశాఖ మంత్రి అమిత్‌షా



నక్సలైట్లు కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31 వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారని ఆయన పేర్కొన్నారు. నక్సల్స్‌ను రూపు మాపడంలో సీఆర్పీఎఫ్ వెన్నుముకగా నిలిచినట్టు ఆయన చెప్పారు. మధ్య ప్రదేశ్ లోని నీముచ్ జిల్లాలో గురువారం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన రైజింగ్‌డే ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలైట్లను ఏరివేయడంలో సీఏపీఎఫ్ తోపాటు సీఆర్పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ ( కోబ్రా) యూనిట్, భద్రతా దళాల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్నంది. గెరిల్లా, జంగిల్ యుద్ధాల్లో ఆ దళం ఆరితేరి ఉందని, నక్సల్స్‌ను ఎదుర్కోవడంలో కోబ్రా దళం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోందన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 400 ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను ఏర్పాటు చేసినట్టు షా వెల్లడించారు.దీనివల్లే ఈ ప్రాంతాల్లో హింస తగ్గిందన్నారు. సుమారు 70 శాతం హింస తగ్గినట్టు చెప్పారు. ఇప్పుడు చివరిదశకు చేరుకున్నట్టు చెప్పారు. దేశ భద్రత కోసం సీఆర్పీఎఫ్ చేసిన సేవలు అసాధారణమైనవని పేర్కొన్నారు. కశ్మీర్‌లో

మిగతా 2లో

## బ్రిటీషర్స్ కే వాళ్లు భయపడలేదు.. మోడీకి రాహుల్ భయపడతారా?: భట్టి



కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు.కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు.పుప్పాలగూడ పరిసరాల్లో సుమారు 450 ఎకరాల్లో మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు,

మిగతా 2లో

## రైతుకు భూమికి ఉన్న బంధమే భూ భారతి:మంత్రి పొంగులేటి



దేశంలో భూ భారతి చట్టం రోల్డ్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ , పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్రపోకుండా మేధావులతో కలిసి భూ భారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆనాడు ఇందిరమ్మ హయాంలో పేదలకు ఇచ్చిన వ్యవసాయ భూములను పింక్ కలర్ కు చెందిన కొందరు లక్షలాది ఎకరాలను కొల్లగొట్టారు. ఆ భూములను ఆడిట్ రూపంలో బయటకు తీసి మళ్లీ పేదలకు పంచాలన్నదే మా

మిగతా 2లో

## రేవంత్ సర్కార్‌ను ప్రజలే కూలుస్తారు

- ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకేంపట్టలేదు
- బంగ్లాదేశ్ మాదిరిగా ప్రజలేఉద్యమిస్తారు




2లో

## బెంగాల్ టీచర్లకుల కొంచెం ఉపశమనం



పశ్చిమ బెంగాల్‌లో కళంకిత ముద్రతో సర్వీసుల నుంచి ఉద్వాసనకు గురైన ఉపాధ్యాయులకు తాత్కాలిక ఊరట దక్కింది. తదుపరి నియామకాల ప్రక్రియ ముగిసే వరకూ ఈ టీచర్లను విధి నిర్వహణలో కొనసాగింపచేయవచ్చునని, ఇందుకు తాము అనుమతిని ఇస్తున్నామని సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లో టీచర్ల రిక్రూట్మెంట్ల వ్యవహారంలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది. దీని ప్రభావం బాధ్యతల్లో ఉన్న వందలాది మంది టీచర్లపై పడింది. వీరిని ఉద్యోగాల నుంచి తీసివేశారు. 2016లో దాదాపుగా 25,753 మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను ఉద్యోగాల నుంచి తీసివేస్తూ కలకత్తా హైకోర్టు వెలువరించిన తీర్పును సుప్రీం కోర్టు

మిగతా 2లో

## ఛత్తీసగఢ్‌లో 22 మంది నక్సల్స్ అరెస్ట్



ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో 22 మంది నక్సల్స్ అరెస్ట్ అయ్యారని గురువారం పోలీసులు వెల్లడించారు. టేకుమట్ల గ్రామం సమీపాన అడవుల్లోంచి తక్కువ క్యాడర్ నక్సల్స్ ఏడుగురు పట్టుబడ్డారని, మరో ఆరుగురు బెల్చూర్ గ్రామ అడవుల్లో దొరికారని , ఇంకో తొమ్మిది మంది కందకర్క గ్రామం అడవిలో పట్టుబడ్డారని పోలీసులు

మిగతా 2లో

## ఈడీతో రాహుల్ గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం




**హైదరాబాద్:** మోడీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు ఫైరయ్యారు. ఈడీని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలన కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా గురువారం హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా నిర్వహించింది. ఇందులో పార్టీ నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపిస్తున్నారని.. విదేశీ లావాదేవీలు జరగనప్పుడు మనీలాండరింగ్ ప్రసక్తే లేదని అన్నారు. . సంస్థకు రూ.90 కోట్లకు పైగా

మిగతా 2లో

# త్వరలో పెరగనున్న మద్యం ధరలు

పైగా మద్యంపై ఆదాయం వచ్చింది. ఈ ధరల పెంపు ద్వారా రాష్ట్ర ఖజానాకు ఏడాదికి దాదాపు రూ. 2,000 కోట్ల అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను దాదాపు 15 శాతం వరకు పెంచింది. దీనివల్ల ఒక్కో బీరుపై సగటున రూ. 20 నుంచి రూ. 30 వరకు ధర పెరిగింది. ముడి సరుకుల ధరలు పెరగడం, ఉత్పత్తిదారుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత బీర్ల ధరల పెంపుకు సంబంధించి ఈ నిర్ణయం తీసుకుంది. పొరుగు రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం ధరలను అధ్యయనం చేసిన ఒక ప్రత్యేక కమిటీ కూడా ధరల పెంపునకు అనుకూలంగా నివేదిక సమర్పించింది.
తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం టెట్రా ప్యాకెట్ల ద్వారా మద్యం అమ్మకాలు చేపట్టే అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టుగా తెలిసింది. అయితే ఈ ప్రతిపాదనలపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఒకవేళ ఆమోదం లభిస్తేమొదట మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేసి ఆ తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 2026 నాటికి నక్సలిజం ఇక చరిత్రే : అమిత్‌షా

ఉగ్రవాదులతో పోరాడటం లోనైనా, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పాలన్నా, నక్సలైట్లను ఎదుర్కోవాలన్నా, సీఆర్పీఎఫ్ చేస్తున్న పోరాటం అసామాన్యమైందన్నారు. ప్రతి అచీవ్‌మెంట్‌లో సీఆర్పీఎఫ్ జవాన్ల పాత్ర కీలకంగా ఉన్నట్టు చెప్పారు. వాస్తవానికి ప్రతి ఏడాది మార్చి 19న సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950 లో ఈ రోజునే కేంద్ర హోం మంత్రి వల్లభాయ్ పటేల్ జెండాను దళానికి అందజేశారు. అయితే ఈ ఏడాది సంబరాలను పొడిగించిన నేపథ్యంలో ఏప్రిల్ 17న పరేడ్ నిర్వహించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌ను ప్రజలే కూలుస్తారు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు."ఈ ప్రభుత్వాన్ని పడగొ ట్టే ఖర్మ మాకేం పట్టలేదు % బం గ్లాదేశ్ లాగా ప్రజలే కూలగొడతారు" అంటూ సంచల న వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం అని, ప్రజలు తమ దగ్గరకు వచ్చి ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారని మాత్రమే చెప్పారని అన్నారు. కాంర గెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనే ప్రజలే కోరుతున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలని తాము కోరుకుంటున్నామని, రేవంత్ రెడ్డే ఐదేళ్లు సిఎంగా ఉండాలని ఉద్ఘాటించారు. అప్పుడే రాష్ట్రంలో కాం గ్రెస్ మరో 20 ఏళ్ల పాటు అధికారంలోకి రాదని విమర్శించారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలని అన్నారు.పార్టీ ఫిరాయింపులను మెదలు పెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆ యారాం గయారాం సంస్కృతిని ఇందిరాగాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు. పార్టీ మారిన ఎం ఎల్‌ఎలు ఎక్కడ ఉన్నారో వారికే తెలియటం లేదని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. తనకేం తెలుసని కడియం శ్రీహరి అంటున్నారని.. ఆయన ఏ పార్టీలో ఉన్నారో అంత అ యోమయంగా ఉందని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌ను స్వాగతిస్తున్నామని అన్నారు. వందల ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరణ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని చెప్పాలనటం సంతోషకరమని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ తర్వాత ఇంకో సిఎం అయితే రాజీనామా చేసేవారని.. రేవంత్ రెడ్డి కాబట్టి దులుపుకుని పోతున్నారని విమర్శించారు. ఇది హెచ్‌సియు విద్యార్థులు, ప్రొఫెసర్ల, పర్యావరణవేత్తల విజయం అని కెటిఆర్ అభివర్ణించారు. అధికార మదంతో విర్రవీగి రారాజులం, నియంతలం అని భావిస్తే అది పొరపాటు అని పేర్కొన్నారు. గచ్చిబౌలి హెచ్‌సియు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాయని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తమ వాదనను సమర్థిస్తూ నివేదికను అందజేసిన కేంద్ర సాధికార సంస్థకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.
న్యాయస్థానంలో విషయం తేలేదాక కంచ గచ్చిబౌలి భూమిని తాకట్టు పెట్టడానికి, లీజుకు ఇవ్వరాదని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. ఆర్థిక అవకవతవలపై ఏజెన్సీలతో విచారణ చేయాలని సుప్రీంకోర్టుకు ఇచ్చినా నివేదికలో తెలిపిందని అన్నారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని కెటిఆర్ అన్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోదీకి కూడా కాంగ్రెస్ కుంభకోణంలో వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో లేదా సిబిఐ, సివిసి లేదా ఇతర విచారణ సంస్థలతో విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ డైలాగులు కొడితే సరిపోదని% విచారణ జరిపించాలని కోరారు. మోదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారని ఏడాది క్రితం మోదీ అన్నారని గుర్తుచేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కాంగ్రెస్ సర్కార్‌పై మోదీ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రవచనాలు చెబుతున్న మోదీ..రేవంత్ ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఆర్ఆర్ ట్యాక్స్ అని మాట్లాడిన ఏడాది తర్వాత హెచ్‌సియులో ఏదో జరుగుతుందని హర్యానాలో మాట్లాడారని పేర్కొన్నారు. రూ. 10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే విచారణ జరపాల్సిందేనని పేర్కొన్నారు. హెచ్‌సియులో ఏ సమస్య ఉన్నా వస్తానని రాహుల్ గాంధీ గతంలో చెప్పారని.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయని, అందుకే హెచ్‌సియు వ్యవహారంలో రాహుల్ గాంధీ నోరు మెదపడం లేదని ఆరోపించారు. చెరువును తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆరోపించారు. ఏఐ వీడియోలు లేవన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి మీద కూడా రేవంత్ రెడ్డి కేసులు పెడతారా..? అని అడిగారు. బిజెపికి చిత్తశుద్ధి ఉందా.. లేదా..? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తామని, నెలాఖరులో బిఆర్ఎస్ సమావేశం తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్లి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని చెప్పారు. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో బిజెపికి ఎండగడతామని అన్నారు.మూటల వేట సిఎందే కానీ.. సిఎస్, అధికారులు బలవుతున్నారని కెటిఆర్ అన్నారు. ఇప్పుడు ఐఎఎస్, అటవీ అధికారుల వంతు అయ్యిందని పేర్కొన్నారు. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉం డాలని సూచించారు. కొందరు పోలీసులు రేవంత్‌రెడ్డి సైన్యంలా వ్యవహరిస్తున్నారని, ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రేవంత్‌కి సొంత సైన్యంలా పనిచేస్తోన్న కొంతమంది పోలీస్ అధికారులు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. సిఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బయటకు వచ్చి ఈ వ్యవహారంలో వివరణ ఇవ్వాలని అన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు వ్యవహారంలో అధికారులను తాను బలిపశువులను చేయలేదని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో అధికారులు బలిపశువులు అవుతున్నారని విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నానని తానే చెప్పానని, అంతేకానీ అధికారులను బలి చేయలేదని తెలిపారు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే తాను బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

# రైతుకు భూమికి ఉన్న బంధమే భూ భారతి:మంత్రి పొంగులేటి

ప్రభుత్వ లక్ష్మన్నారు. ధరణి పేరుతో గతంలో అసైన్డ్ భూములను కబ్జా చేశారు. ఆ భూములను తిరిగి పేదవాడికి చెందే విధంగా చూస్తామన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భూ భారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూ భారతి చట్టంరైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు.తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతిపక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూ భారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డుపడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. మొదటి విడత 6వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్ పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో , మన సాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. మొదటగా 4 మండలాలను పైలెట్ గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టంగురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు పైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.
తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ ధరణి స్థానంలో సరళమైన భూ భారతి పోర్టల్ ను ఈ నెల 14న ప్రారంభించిందని, నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాన్ని పైలెట్ మండలం గా ఎంపిక చేసిందని తెలిపారు. భూ పరిపాలనలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పోర్టల్ ను జిల్లా అధికార యంత్రాంగం, ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు డా. వాకిటి శ్రీహరి, డా. చిట్టెం పర్నికారెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్ , కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎనుముల తిరుపతిరెడ్డి,భూ భారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ శాఖ , జ్యోతి బుద్ధ ప్రకాశ్ , ఐఏఎస్ , ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏ సెక్రటరీ మంద మకరంద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోం, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,న్యాయవాది భూమి సునీల్ , ఆర్డీఓ రామచందర్ నాయక్ , డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మద్దూరు సింగిల్ విండో చైర్మన్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీషర్స్ కే వాళ్లు భయపడలేదు.. మోడీకి రాహుల్ భయపడతారా?: భట్టి

మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, పరిశ్రమల, రెవెన్యూ శాఖ కీలక అధికారులతో సమావేశం నిర్వహించారు. పుప్పాలగూడ ప రిసరాల్లో ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల కోసం ప్రభుత్వం గతంలో స్థలాలు కేటాయించింది. వీరితోపాటు రెవిన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ తదితర సొసైటీలకు సుమారు 200 ఎకరాల పైచిలుకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. పుప్పాలగూడ పరిధిలో సొసైటీలకు కేటాయించిన భూములను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ భూమికి పక్కనే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కు సంబంధించిన సుమారు 250 ఎకరా ల విస్తీర్ణం ఉన్నట్లుగా అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.మొత్తంగా మొదటి దశలో ఐటి నాలెడ్జ్ హబ్ అభివృద్ధికి సుమారు 450 ఎకరాలు అందుబాటులో ఉందని చె ప్పారు. మొదటి దశలో ఏర్పాటు చేయనున్న ఐటీ హబ్ ద్వా రా ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభిస్తుందని అధికారులు మంత్రుల బృందానికి సూచించారు. కాంగ్రెస్ ము ఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో హైటెక్ సిటీకి శంకుస్థాపన జరిగింది. ఆ తర్వాత నాలెడ్జ్ హబ్ ఏర్పాటు కాగా ఆ తర్వాత ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ రూపు దిద్దుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగాల్లో వచ్చిన ప్రతి మార్పులో హైదరాబాద్ భాగస్వామి అయిందని, ఇప్పుడు కూడా ఐటీ రంగంలో ఏఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పును హైదరాబాద్ అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయించింది.
హైదరాబాద్ ఆర్థిక అభివృద్ధిలో సుస్థిర స్థానాన్ని ఇప్పటికే సాధించింది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడం సాధ్యం కాదని ఆర్థికవేత్తలు స్పష్టం చేసిన విషయాన్ని మంత్రులు చర్చించారు. అభివృద్ధిని కొనసాగించే క్రమంలో పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# భూమి వెలుపల కూడా జీవరాశి?

భూమికి వెలుపల కూడా ప్రాణి ఉందా? ఎక్కడ నిగూఢంగా దాగి ఉంది? అనే ప్రశ్నకు ఇప్పుడు కీలక సమాధానం దక్కింది. భూ బాహ్యంలో కూడా ప్రాణి ఉనికి ఉందనే విషయాన్ని తెలిపే అత్యంత కీలక , బలీయ ఆధారం ఒక్కటి అందుబాటులోకి వచ్చింది.జలచరాల నుంచి ఉత్పత్తి అయిన కణాలను భూమి వెలుపల గుర్తించారు. దీనితో ఇక సౌర వ్యవస్థకు వెలుపల కూడా ప్రాణి ఉందనే విషయం స్పష్టం అవుతోందని పరిశోధకులు తెలిపారు. అయితే సంబంధిత విషయంలో మరింతగా స్పష్టత రావల్సి ఉంటుంది. సౌర వ్యవస్థకు బాహ్య కక్షలో ఉండే గ్రహంలో ఈ జీవరాశి సంబంధిత సాక్ష్యాన్ని పరిశోధకులు పసికట్టారు. ఈ గ్రహాన్ని కె 2 18 బిగా వ్యవహరిస్తున్నారు, భూమితో పోలిస్తే ఈ గ్రహం ఎనిమిదన్నర రెట్లు ఎక్కువగా ఉంటుంది.ఇంతకు ముందు



కార్బన్ లక్షణపు కణాలైన మిథేన్, కార్బన్ డై ఆక్సైడ్ వంటివి ఇక్కడనే కనుగొన్నారు. ఇది జీవ పరిణామ క్రమంలో కీలక పరిణామం అయింది. ఇప్పుడు ప్రత్యేకతను సంతరించుకుని ఉన్న గ్రహం భూమికి 120 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇది స్టార్ కె2 18 చుట్టూ పరిభ్రమిస్తుంది. ఈ గ్రహం లోగుట్టు గురించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు పెద్ద ఎత్తున అధ్యయనం చేశారు. సమాచారాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందిన టెలిస్కోప్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక్కడ లభ్యం అయిన పదార్థాలు, కణసముదాయం ఇంతకు ముందు ఎక్కడా లేని విధంగా ఉండటంతో దీనికి మరో ప్రాణి ఉనికికి సంబంధం ఉందనే కోణంలో ఈ అంశంపై మరింత సమగ్రంగా అధ్యయనం చేస్తున్నట్లు పరిశోధకులు తెలిపారు.

# బెంగాల్ టీచర్లకుల కొంచెం ఉపశమనం

ఎప్రిల్ 5వ తేదీన సమర్థించింది. పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ( డబ్లుబిఎస్ఎస్‌సి) ఆధ్వర్యంలో టీచర్ల రిక్రూట్మెంట్ జరిగింది. ఇందులో అధికార టిఎంసి నేతల ప్రమేయంతో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే ఆరోపణలు నిర్ధారణ అయ్యాయి.తాజాగా టీచర్ల రిక్రూట్మెంట్ల కోసం ప్రకటనకు సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. రిక్రూట్మెంట్ల ప్రక్రియ మార్చి 31 నాటికి పూర్తి కావాలని తెలిపింది. అక్రమ నియామకాలు చెల్లనేరవని, తాజాగా ఉపాధ్యాయుల భర్తీ జరగాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇప్పుడు వెలువరించిన తాజా ఉత్తర్వులలో పాత వారిని తదుపరి ఏర్పాట్లు , నియామకాలు జరిగే వరకూ కొనసాగించవచ్చునని పేర్కొనడం మమత ప్రభుత్వానికి ఉపశమనం కల్పించింది. ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సంబంధిత వ్యవహారంపై స్పందించింది. నూతన ఎంపిక ప్రక్రియను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై స్పందించిన ధర్మాసనం దిద్దుబాటు చర్యలను డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాల్సి ఉందని ప్రభుత్వాన్ని ఆదేశించింది. మే 31 నాటికి తాజా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. మొత్తం ప్రక్రియను ఈ ఏడాది చివరి తేదీ నాటికి ముగించాలని తెలిపింది.మే 31 నాటికి తాజా రిక్రూట్మెంట్ల ప్రకటన వెలువరించకపోతే తాము తదుపరి ఆదేశాలను వెలువరిస్తామని, జరిమానా కూడా విధిస్తామని ధర్మాసనం హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాల్సి ఉంటుంది. అప్పటి రిక్రూట్మెంట్‌లో ఆరోపణలకు అంటే లంచాలు ఇవ్వకుండా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను ముందుగా గుర్తిస్తారు. వీరిని విధులలో కొనసాగిస్తారు. ఇక అనారోగ్య కారణాలతో ఉన్న వారిని కూడా తీసివేయరాదని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.

# ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సల్స్ అరెస్ట్

వివరించారు. వీరి దగ్గర నుంచి టిఫిన్‌బాంబులు, జిలాటిన్ స్టిక్స్, డిటొనేటర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, బ్యాటరీలు, మావోయిస్టు కరపత్రాలు , ఇతర వస్తువులు స్వాధీనం అయ్యాయని చెప్పారు. అరెస్టయిన వీరంతా 19 45 ఏళ్ల లోపు వారే

# ఈడీతో రాహుల్ గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం

అప్పులున్నా.. ప్రజా గొంతుకగా ఉండాలని పత్రికను నడిపారని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈడీ ద్వారా సమన్లు పంపుతున్నారని.. రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని.. బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతోందిన ధ్వజమెత్తారు.

# న్యాయవ్యవస్థ పనితీరులో తెలంగాణకు ద్వితీయ స్థానం..




దేశంలో న్యాయవ్యవస్థ పనితీరుపై ఇండియా జస్టిస్ విడుదల చేసిన రిపోర్ట్-2025 లో తెలంగాణా న్యాయస్థానాలకు ప్రశంసలు లభించాయి. నూటికి నూరు శాతం కేసులను పరిష్కరిస్తూ తెలంగాణ ద్వితీయస్థానం సాధించింది. వరుసగా మూడేళ్ల నుంచి 100శాతం కేసుల క్లియరెన్స్‌తో తెలంగాణలో న్యాయపాలన మెరుగ్గా ఉందని ఈ నివేదిక పేర్కొంది.
కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనీషియేటివ్, విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ, టీ-ఎస్-ప్రయాస్, హౌ ఇండియా లీవ్స్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ లాంటి సంస్థల సహకారంతో టాటా ట్రస్టు ఈ అధ్యయనం నిర్వహించింది.దేశంలోని జిల్లా కోర్టుల్లో మహిళా జడ్జీల ప్రాతినిధ్యం 2025లో 38.3 శాతానికి పెరిగింది. కాగా 55.3 శాతంతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. హైకోర్టుల్లో మహిళా జడ్జీల ప్రాతినిధ్యం దేశవ్యాప్తంగా 14 శాతం ఉండగా తెలంగాణలో అత్యధికంగా 33.3 శాతంగా ఉన్నట్లు తాజా నివేదికలో వెల్లడైంది.

# రాహుల్ సంకల్పం ముందు మోడీ కుట్రలు పనికిరావు : మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్: కక్షసాధింపులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేసులు పెడుతున్నారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని అన్నారు. టిపిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఈడి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాహుల్ ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికే అక్రమ కేసులు పెడుతున్నారని మహేష్ గౌడ్ అన్నారు. కులగణనతో మోదీకి రాహుల్ రాజకీయ మరణశాసనం రాశారని చెప్పారు. రాహుల్ సంకల్పం ముందు మోడీ కుట్రలు పనికిరావని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.ంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు పడ్డారని టీపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. అవి ఫేక్ వీడియోలు అని తెలిశాక కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించారని చెప్పారు.దీనిపై బిఆర్ఎస్ నాయకులు అందరనీ తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ 400 ఎకరాల భూములను ప్రైవేటుపరం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించిందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.కాగా, ఇటీవల ఓ పబ్లిక్ మీటింగ్ లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతుందని ధ్వజమెత్తారు. అడవులపై బుల్డోజర్లు నడపడంలో తెలంగాణ సర్కారు బిజీగా ఉందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం అడవులను కాపాడుతుంటే.. కాంగ్రెస్ సర్కారు అడవులను నాశనం చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల గురించి గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే.

# సత్యమేవ జయతే



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గుండ్ల మాచూనూర్ గ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాస్ కు ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం మాజీ ఉపసర్పంచ్ మన్నే శ్రీనివాస్, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గునుకుంట్ల శంకర్ లు అందజేశారు. నిరుపేదలు అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి అప్పులు చేసి లక్షల రూపాయలు వెచ్చించి చికిత్స చేయించుకునే వారికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ డబ్బులు మంజూరు కి కృషి చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ మన్నె ప్రభాకర్, మాజీ కోఆప్షన్ సభ్యులు శ్రీహరి, బిక్షపతి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : రైతులు జొన్నలు దళారుల వద్దకు తీసుకొనిపోయి మోసపోకుండా.. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్మాలన్నారు ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ధి పొందాలని కోరారు. సంగారెడ్డి జిల్లా మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. ఇవాళ సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు 3371 రూపాయలను ప్రకటించింది అన్నారు. రైతులు జొన్నలు దళారుల వద్దకు తీసుకొనిపోయి మోసపోకుండా.. కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అమ్మాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ధి పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలోసొసైటీ వైస్ చైర్మన్ కాంతమ్మ, ఏడాకులపల్లి గ్రామ మాజీ రైతుబంధు అధ్యక్షులు, ఏడాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రభు పటేల్, సొసైటీ డైరెక్టర్లు అనాంత్ రామ్ గౌడ్, శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ జహీరాబాద్ సర్కిల్ పోమునింగ్, అగ్రికల్చరల్ ఏఈవో వేద, సొసైటీ సీఈఓ శ్రీశైలం, వివిధ గ్రామాల రైతులు రైతులు సంగారెడ్డి, బద్రి, వెంకట్, నర్సింలు, బీరప్ప, విట్టల్ , పండరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు



సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం, భూభారతి చట్టం -2025 అవగాహన సదస్సు గురువారం సదాశివపేట పట్టణం మండల కేంద్రంలోని దుర్గా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్య అతిధులుగా పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూ భారతి, రెవిన్యూ అవగాహన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈసందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విది విధానాలు వివరించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ ), మాధురి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి రవీంధర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ కె.సరస్వతి, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలి : ఎంపీడీవో విజయలక్ష్మి

సత్యమేవ జయతే - వికారాబాద్ వికారాబాద్ : గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా చూడాలని ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం మోమిన్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో తాగునీటి ఏర్పాటు, పారిశుద్ధ్య సౌకర్యాలపై చ ్ రి ్ర ం చ ా ం ్ ు . తమ గ్రామాల్లోని అన్ని పాఠశాల భవనాలను కార్యదర్శులు సందర్శించి, వాడలేని తరగతి గదులు ఉన్నచోట విద్యార్థుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సంబంధిత పనులను నిష్టతో పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈ, ఎంఈఓ, ఏఈ పీఆర్ఆర్, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే గారి సినిమా రిలీజ్ ఆపడంపై బీసీ,ఓబిసి, ఎస్సి,ఎష్టి,ముస్లిం, క్రిస్టియన్స్ లు మనువాదులను హెచ్చరిస్తూ,తీవ్రంగా వ్యతికిస్తు ఖండిస్తు,పైర్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఈ నెల ఏప్రిల్ 11నముంబా యి విధుల్లో కధంతొక్కిన బహు జన శ్రేణులు " పూలే సినిమాకు అడ్డ%శీ%కులు కలిపించొద్దుఅని.." పన్నులు రద్దు చేసి సిమిమాను విడుదల చేయాలి..! అంటూ ప్రకాష్ అంబేద్కర్ నాయకత్వం లో నినదించిన బహుజను శ్రే ణులు,!

లితెలంగాణ రాష్ట్ర%శీ%లో ఏ కద లిక లేదు,? ఎందుకు? పూలే సిని మా విషయ%శీ%లో బ్రాహ్మణ సంఘా ల జబర్దస్తిని నిరసిస్తూ ఒక్కబహు
జన సంఘం స్పందించ లేదు, ఒక స్టేట్మెంట్ కూడ ఇవ్వలేదెందుకు,?.
పూలే సినిమాను వెంటనే విడుద ల చేయాలని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, తెలంగా ణ అంబేద్కర్ యువజన సంఘం, జజ్జనక కళా మండలి, గద్దర్ అభి మానుల సంఘాలు,డిమాండ్ చే స్తున్నాయి. లేదా పెద్ద ఎత్తున బీసీ ఓబిసి,ఎస్సి,ఎస్టీ, ముస్లిం,క్రిస్టియ న్,సిక్కులను కలుపుకొని మను వాదులకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

## : టెట్ ఫీజును పెంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్

### - తక్షణమే టేట్ ఫీజు తగ్గించాలి అని నిరసన



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల జోగులాంబ గద్వాల : బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య
తక్షణమే టెట్ ఫీజును తగ్గించాలని గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయం దగ్గర నిరుద్యోగులతో కలిసి నిరసన తెలిపిన బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య
ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.. ఎన్నికలు హామీలో భాగంగా నిరుద్యోగులను రెచ్చగొట్టి మేము గద్దెనెక్కితే తక్షణమే మీకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (%ఙఱ%)పరీక్షకు ఫీజు లేకుండా ఉచితంగా ఆన్లైన్లో అప్లై చేసుకుంటామని మాట ఇచ్చి ఈనాడు మోసం చేస్తూ పేపర్ కు 750/- రెండు పేపర్లు కలిపి 1000/- రూపాయలు టెట్ ఫీజు తీసుకోవడం ఇది నిట్టనిలుగా నిరుద్యోగులను ముంచడమే.

ఆనాడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నిండా ముంచి, సంవత్సరంకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మోసం.

జాబ్ క్యాలెండర్ ద్వారా మీ జీవితాలను వెలుగులు నింపుతామని, ఈరోజు దాన్ని జోక్ క్యాలెండర్ గా మార్చి నిరుద్యోగుల యొక్క జీవితాలను చీకటిగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

16 నెలల్లో 57 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నది. వీటిలో కాంగ్రెస్ సర్కార్ కొత్తగా భర్తీ చేసింది 6 ఉద్యోగాలే! గ్రూప్-1, డీఎస్సీలు కూడా కేసీఆర్ ఆధ్వర్యంలో విడుదలైనవే. పాత వాటిని రద్దుచేసి కొన్ని పోస్టు కలిపి విడుదల చేసినవే. కాంగ్రెస్ భర్తీ చేసినట్టు చెప్పుకుంటున్నా ఉద్యోగాలన్నీ గతంలో కేసీఆర్ గారి ఆయంలో 2022, 2023లో నోటిఫికేషన్లు ఇచ్చినవి. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసి తామే ఉద్యోగాలు ఇచ్చినట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిల్డప్ ఇస్తున్నది. జెఎల్ నోటిఫికేషన్ దాదాపు 13 ఏళ్ల తర్వాత కేసీఆర్ సర్కార్ విడుదల చేసింది. ఇటీవల ఫలితాలు ప్రకటించిన గ్రూప్ 4 సహా పలు పరీక్షలను బీఆర్ఎస్ సర్కార్ హయాంలోనే నిర్వహించారు.

గ్రూప్-2 గ్రూప్ 3 నోటిఫికేషన్లు కూడా బిఆర్ఎస్ సర్కారే విడుదల చేసింది వాటిలో కొన్ని కోర్టు కేసుల కారణంగా నిలిచిపోగా ఇటీవల న్యాయస్థానాల్లో చిక్కుముడులు విడటంతో ఇప్పుడు నియమక పత్రాలు ఇచ్చి తామే ఇచ్చినట్టు కాంగ్రెస్ సర్కార్కు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.లి ఒక నోటిఫికేషన్ ఇవ్వని జాబ్ క్యాలెండర్ ఇదే.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ కూడా ఇప్పటివరకు విడుదల కాలేదు. ఈ విధంగా ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వని జాబ్ క్యాలెండర్ గా రికార్డు ఎక్కింది.

అక్టోబర్లో గ్రూప్ -1 కొత్త నోటిఫికేషన్ ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదు.

విద్యుత్ సంస్థల్లో ఇంజనీరింగ్ పోస్ట్ ల భర్తీ నోటిఫికేషన్లు జార చేయాల్సి ఉండగా అది జాడలేదు.

జాబ్ క్యాలెండర్ పై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలో కేవలం ప్రకటన మాత్రమే చేసి చేతులు దులుపుకోవడం అంటే నిరుద్యోగులను నిండా ముచ్చటమే అని అన్నారు.

కచ్చితంగా భవిష్యత్తులో మీరు నిరుద్యోగులకు ఏవైతే హామీ ఇచ్చారో వాటిని నెరవేర్చు వరకు టిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, మాధవ్, నరేష్, చిన్నారి, చక్రవర్తి, మరియు టెట్ కు గ్రంధాలయం లో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

### బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చక్రపాణి



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : వరంగల్లో ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చక్రపాణి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో గురువారం నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబందించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సిరిసిల్ల నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సభను విజయవంతం చేయడంలో భాగంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో పార్టీ శ్రేణుల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ప్రతీ కార్యకర్త నేను సైతం కేసీఆర్ సభకు వస్తామంటూ నినదిస్తున్నారని తెలిపారు. ప్రతీ ఒక్కరినీ సభను విజయవంతం చేయడంలో భాగస్వాములను చేసే విధంగా కృషి చేస్తామన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందన్నారు. కేసీఆర్ పాలనను గుర్తుచేసుకుంటూ స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు సిద్ధవుతున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు పని చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడురి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజి చైర్మన్ కళ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణాధ్యక్షురాలు బత్తుల వనజ, నాయకులు బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, సత్తార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

%ళి6:15గ్రావీ, 4/17/2025ది% ం91 91213 73951: ఎండ్

## గోదావరిఖనిలో చిరు వ్యాపారులకు 'భరోసా'



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : పారిశ్రామిక ప్రాంతంలోని చిరు వ్యాపారులకు భరోసా స్వచ్ఛంద సంస్థ బాసటగా నిలిచింది. నల్లి ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా భరోసా సంస్థ నిర్వాహకులు నసీమా ఆధ్వర్యంలో గురువారం చిరు వ్యాపారం చేసుకుంటూ ఎండకు ఇబ్బంది పడుతున్న వారికి బాసటగా జంబో గొడుగులను అందజేసి ఉదారతను చాటుకున్నారు.
రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా చిరు వ్యాపారాలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు గొడుగులు ఆసరగా ఉంటాయని అందజేసినట్లు తెలిపారు. అలాగే పారిశ్రామిక ప్రాంతంలో రోడ్ల పక్కన ఎండలో ఇబ్బందులను తట్టుకుంటూ జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారులకు త్వరలోనే వీటిని మరింతగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు బొల్లం మధుబాబు, పైడిపల్లి దీపక్ కుమార్, ఎండీ హకీమ్, కుంట సది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**: యాకూబ్ షావలీ**






సత్యమేవ జయతే - కత్తగుడెం

కత్తగుడెం : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీపీఓ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. జీఓ నంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు పెంచాలని, మల్టీ పర్పస్ జీఓ 51ని రద్దు చేసి గ్రామ పంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చట్టాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. సాధారణ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని. గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామ పంచాయతీ కార్మికులకు కూడా నెల నెలా వేతనాలు వ్యక్తిగత అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఎదులపురం గోపాలరావు, సహాయ కార్యదర్శి నూప భాస్కర్, జిల్లా నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, వేల్పుల రమేశ్, మల్సూర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ లక్ష్మణ్, సహాయ కార్యదర్శి నీలం భాస్కర్, కోశాధికారి బానోతు ధనవంతురావ్, సుమన్, రామ్ చందు, మంచ్యా, రాజయ్య, రాము, సేవియా, ముత్తయ్య పాల్గొన్నారు.

## కలెక్టర్ సమక్షంలోనే ప్రొటోకాల్ ఉల్లంఘన.. భూ భారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే అత్యుత్సాహం



సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : కలెక్టర్ సమక్షంలోనే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడటం స్థానికంగా చర్చనీయాశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే..ఐనవోలు మండలం కేంద్రంలో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వేదిక పైన ఉండగానే ఎమ్మెల్యే స్వయంగా మైక్ తీసుకొని మరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుతో మొదలుకొని.. కార్యకర్త వరకు సభ వేదిక పైన కూర్చొపెట్టే కార్యక్రమం అంత కలెక్టర్ సమక్షంలోనే చేపట్టడం విస్మయానికి గురి చేసింది. కాంగ్రెస్ పార్టీ మీటింగా లేక ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే అవగాహన ప్రోగ్రామా? అనేది సభలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్రమశిక్షణ మారు పేరుగా ఉన్న పోలీస్ శాఖలో పోలీసు కమిషనర్ గా విధులు నిర్వహించిన వ్యక్తే ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన కార్యక్రమాలకు పాల్పడడం విడ్డూరంగా మారిందని సొంత పార్టీ కార్యకర్తలే చర్చించుకోవడం గమనార్హం.

# సత్వర న్యాయానికే నూతన కోర్టుల ఏర్పాటు : హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి



సత్యమేవ జయతే - హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ : కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకే నూతన కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధారాణి తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజనతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పెండింగ్ కేసుల సంఖ్య అధికంగా ఉందని ఈ కేసుల పరిష్కారానికి నూతన కోర్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నూతన కోర్టుల సముదాయాన్ని, అలాగే న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణాల కోసం బార్ అసోసియేషన్ సభ్యులు రాంరెడ్డి ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేసి ప్రభుత్వం నుండి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేసుకోవడం సంతోషకరమన్నారు.

హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ న్యాయవాదుల చిరకాల వాంఛ ఈ నూతన కోర్టు ప్రారంభోత్సవంతో నెరవేరినట్లుగా భావిస్తున్నానన్నారు. పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రిమినల్ కేసులు ఆయా మండలాల లోని సివిల్ కేసులు మొత్తం 3,067 కేసులను నూతన కోర్టుకు కేటాయించినట్లు చెప్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడి విన్నపం మేరకు త్వరలోనే నూతన కోర్టుకు న్యాయమూర్తిని కేటాయించడానికి ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

జస్టిస్ సుజన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 8 వేల కేసులు మాత్రమే పెండింగ్ లో ఉండగా ఒక్క హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8,500 కేసులు పెండింగ్‌లో ఉండడం ఆశ్చర్యపరిచిందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని పరిగణలోకి తీసుకుని బార్ అసోసియేషన్ విన్నపం మేరకు నూతన కోర్టును మంజూరు చేశామన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ.. న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తులు అనుమతులు జారీ చేయాలని అలాగే నూతన కోర్టుకు సాధ్యమైనంత త్వరలో న్యాయమూర్తిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ మాట్లాడుతూ హుజూర్‌నగర్ న్యాయవాదుల అభ్యర్థన మేరకు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయడం పట్ల హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ తో పాటు పలువురు న్యాయమూర్తులను గజమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యామ్ కుమార్, సురేశ్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి : జిల్లా వైద్యాధికారి సౌభాగ్య లక్ష్మి



సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ : రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని మహబూబ్‌నగర్ జిల్లా వైద్యాధికారి సౌభాగ్య లక్ష్మి ఆదేశించారు. దామరగిద్దలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను ఆమె పరిశీలించారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, కేంద్రం లో కాన్పుల సంఖ్య పెంచాలని కోరారు. 30 సంవత్సరాలుపై బడిన అందరికి మధుమేహ, రక్త పోటు పరీక్షలు జరిపి మందులు ఇవ్వాలని అన్నారు.

వడ దెబ్బ గురించి గ్రామాలలో అవగాహన కల్పించి అవసరమున్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఇవ్వాలని అన్నారు. ప్రాథమిక కేంద్రంలో అన్ని గదులు పరిశీలించి, మందుల గదిలో అవసరమైనా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఆమె వెంట వైద్యులు సుదేష్ణ , నారాయణ , జానకి , ఫార్మసిస్ట్ వెంకట్ రాంరెడ్డి , డీపీఎంవో భిక్షపతి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి భూకమతానికి భూధార్ కార్డు : ఎమ్మెల్యే మేఘూరెడ్డి

సత్యమేవ జయతే - వనపర్తి

వనపర్తి : రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే ప్రతి భూకమతానికి భూధార్ కార్డును ప్రభుత్వం ఇవ్వనుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి, భూమి హక్కుల రికార్డు %-% 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన నిర్వహించారు.

రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకుల సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం %-% 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. భూ భారతి చట్టాన్ని అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్రని వివరించారు.

పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంపై రెవెన్యూ రైతులతో పాటు అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఈ నూతన చట్టం ద్వారా అనేక భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించనుందని తెలిపారు.

సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే



పెద్దమందడి మండల కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి స్వప్న అనే దళితకుటుంబానికి చెందిన సన్న బియ్యం లబ్ధిదారుల ఇంటిని సందర్శించి, ఆమె ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ సరస్వతి, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో రాజీవ్ రహదారి పై బస్సు లారీ ఢీ లారీ ఢీ

## ,డ్రైవర్‌తోపాటు 25 మందికి కి తీవ్ర గాయాలు

## - ఐదుగురి పరిస్థితి విషమం



- పెద్దపల్లి ఆసుపత్రికి తరలింపు

సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా రాజీవ్ రహదారిపై వస్తున్న బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 25 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన పెద్దపల్లి మండలం అందుగులపల్లి, అప్పన్నపేట గ్రామాల మధ్య చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. రాజీవ్ రహదారిపై పెద్దపల్లి మండలం అందుగులపల్లి, అప్పన్నపేట గ్రామాల మధ్య మరమ్మతుల పనులు జరుగుతుండగా రోడ్డును వన్ వే చేశారు. దీంతో ఎదురెదురుగా వస్తున్న గోదావరిఖనికి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పెద్దపల్లి వైపుకు వస్తుండగా.. పెద్దపల్లి వైపు నుంచి కరీంనగర్ వైపుకు మట్టి లోడ్ తో తరలి వెళ్తున్న లారీ రెండూ ఢీకొన్నాయి. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 50 మందిలో డ్రైవర్‌తోపాటు 25 మంది ప్రయాణికులు తీవ్ర గాయాల పాలయ్యారు. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉండగా.. మరి కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. అలాగే లారీ డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలయ్యాయి.

కాగా క్షతగాత్రులను 108 వాహనంతో పాటు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రికి హుటాహుటిన తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాల కూల్చివేత

సత్యమేవ జయతే - మేడ్చల్

మేడ్చల్ : ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన చెరువు, కుంటల ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు ఇవాళ మండల పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో వెలసిన నిర్మాణాలను తొలగించారు. బాచుపల్లి మండలం నిజాంపేట తురక చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వెలిసిన ఓ నిర్మాణంతోపాటు సర్వేనెంబర్ 191 సైదప్ప కాలనీలోని ఓ నిర్మాణంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇవాళ తహసీల్దార్ పూల్ సింగ్ ఆదేశం మేరకు గిర్దావర్ భానుచందర్ ఆధ్వర్యంలో రెండు నిర్మాణాలను జేసీబీ సహాయంతో



తొలగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన చెరువు, కుంటల ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# నీలి రంగు అరటి పండ్లు నిజమేనా..? ఇవి అసలు ఉన్నాయా..? ఎలాంటి లాభాలను అందిస్తాయి..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు సోషల్ మీడియాలో వస్తున్న ఫొటోలు లేదా వీడియోల్లో అసలు నిజం ఎంత ఉంది.. అన్న విషయం ఎవరికీ తెలియడం లేదు. చాలా మంది ఫేక్ ఫొటోలు, వీడియోలను కూడా నిజమే అని నమ్మి బోల్తా పడుతున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు సైతం ఫేక్ ఫొటోలు, వీడియోలు, అసలు వాటికి తేడా గుర్తించలేకపోతున్నాయి. అయితే అలా ఈ మధ్య కాలంలో వైరల్ అయిన చాలా ఫొటోల్లో నీలి రంగు అరటి పండ్ల ఫొటో కూడా ఒకటి. ఈ అరటి పండ్లను బ్లూ జావా అరటి పండ్లని అంటారని, ఈ రంగులో ఉన్న పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని చాలా మంది సోషల్ మీడియాలో నీలి రంగులో ఉన్న అరటి పండ్ల ఫొటోలను షేర్ చేస్తున్నారు. అయితే ఫ్యాక్ట్ చెక్ సంస్థలు చెబుతున్న ప్రకారం ఆ ఫొటోలు నిజమైనవి కావని, అవి మార్ఫింగ్ చేయబడ్డాయని తేలింది.

**సోషల్ మీడియా ఫొటోలు అసలువి కావు..**

నీలి రంగు అరటి పండ్లు ఉన్నాయి. కానీ అవి మరీ అంత నీలి రంగులో ఉండవు. ఆకుపచ్చ రంగుపై కాస్త నీలి రంగు కోటింగ్ వేస్తే ఎలా ఉంటుందో ఆ పండ్లు అలా ఉంటాయి. ఇక ఆ పండ్లు పండే కొద్దీ మీద తొక్క పసుపు రంగులోకి మారుతుంది. సాధారణ అరటి పండ్లలాగే ఆ తొక్క కూడా పసుపు రంగులో ఉంటుంది. కానీ లోపల గుజ్జు మాత్రం ఐస్ క్రీమ్‌లా చాలా మెత్తగా మారుతుంది. దీంతో బ్లూ జావా అరటి పండ్లనే ఐస్ క్రీమ్ అరటి పండ్లు అని కూడా పిలుస్తారు. సాధారణ అరటి పండ్లతో పోలిస్తే వీటి గుజ్జు చాలా మెత్తగా ఉంటుంది. ఐస్ క్రీమ్ ఫ్లేవర్‌ను కలిగి ఉంటుంది. కనుకనే ఈ అరటి పండ్లను ఐస్ క్రీమ్ బనానాస్ అని కూడా పిలుస్తారు. అంతేకానీ ఈ పండ్ల తొక్క లేదా లోపలి గుజ్జు చిత్రాల్లో చూపించినట్లు నిజంగానే నీలి రంగులో ఉండదు. కొందరు యూజర్లు నెటిజన్లను తప్పుదోవ పట్టించేందుకే సాధారణ అరటి పండ్లను ఫొటోషాప్ చేసి అలా నెట్‌లో వైరల్ చేశారని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి.

**ఆగ్నేయాసియాలో సాగు ఎక్కువ..**

ఇక బ్లూ జావా అరటి పండ్లు కేవలం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. ఆగ్నేయ ఆసియా ప్రాంతంతోపాటు హవాయి దీవుల్లో బ్లూ జావా అరటి పండ్లను బాగా పండిస్తారు. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్‌లలోనూ ఈ అరటి పండ్లను ఎక్కువగా సాగు చేస్తారు. వీటి ధర చాలా ఎక్కువగా ఉంటుంది. వీటి ఐస్ క్రీమ్ ఫ్లేవర్ కారణంగా చాలా మంది ఈ పండ్లను ఇష్టంగా తింటారు. ఈ పండ్లు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. బ్లూ జావా అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఈ అరటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది చర్మాన్ని సంరక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా కూడా ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లలో విటమిన్ బి6 అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మూడ్‌ను మారుస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతత లభించేలా చేస్తుంది. విటమిన్ బి6 వల్ల మెదడు యాక్టివ్‌గా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గర్భిణీలు ఈ పండ్లను తింటే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా బ్లూ జావా అరటి పండ్లను తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కానీ సామాజిక మాధ్యమాల్లో షేర్ అవుతున్న ఫొటోల మాదిరిగా ఇవి అచ్చం నీలి రంగులో ఉంటాయని భ్రమ పడకండి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# తలనొప్పి తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌తో పనిలేదు..ఈ ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు..



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు ప్రస్తుతం చాలా మంది నిత్యం తలనొప్పి సమస్యతో బాధపడుతున్నారు. దీన్ని పట్టించుకోకుండా అలాగే నిర్లక్ష్యం చేస్తే అది మైగ్రేన్‌గా కూడా మారుతోంది. తలనొప్పి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వంటి కారణాల వల్ల చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. ఇక ఎండకాలం శరీరంలో నీరు త్వరగా ఆవిరైపోతుంది. దీంతో తలనొప్పి వస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడితే తలనొప్పి వస్తుంది. అయితే తలనొప్పి వస్తే అందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**అల్లం టీ..**

ఎండాకాలంలో శరీరంలోని నీరు త్వరగా బయటకు పోతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. ఇది తలనొప్పిని కలగజేస్తుంది. ఒక వేళ మీకు వచ్చిన తలనొప్పి ఇలాంటిదే అయితే నీళ్లను బాగా తాగాలి. నీటి శాతం అధికంగా ఉండే పుచ్చకాయలు, తర్బూజా వంటి పండ్లతోపాటు కీరదోసను తినాలి. దీంతో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. అలాగే శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీంతో తలకు రక్త ప్రసరణ మెరుగు పడి తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్లం టీని సేవిస్తున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి తలనొప్పిని తగ్గిస్తాయి. చిన్న అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఒక కప్పు మోతాదులో అల్లం టీని సేవించాలి. దీంతో కూడా తలనొప్పి తగ్గిపోతుంది.

**పెప్పర్‌మింట్ ఆయిల్..**

పెప్పర్‌మింట్ ఆయిల్ మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీని ఎసెన్షియల్ ను తెచ్చి అందులో కాస్త ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరినూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని నుదుటిపై రాయాలి. రోజుకు ఇలా 2 సార్లు చేస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. బాగా కాంతి ఎక్కువగా ఉండే వస్తువులను తదేకంగా చూసినా కొందరికి తలనొప్పి వస్తుంది. అంటే ఉదాహరణకు టీవీలు లేదా కంప్యూటర్లు, ఫోన్లకు బ్రైట్‌నెస్‌ను అధికంగా పెట్టి కొందరు చూస్తారు. ఇది అసలు మంచిది కాదు. కళ్లపై తీవ్రమైన ఒత్తిడి పడేలా చేస్తుంది. దీంతో తలనొప్పి వస్తుంది. కనుక డిజిటల్ తెరలను ఎల్లప్పుడూ చాలా తక్కువ బ్రైట్ నెస్‌లోనే వీక్షించాలి. అలాగే తలనొప్పి అధికంగా ఉన్నవారు అరటి పండ్లను తింటే మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఉండే మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు తలనొప్పిని తగ్గిస్తాయి.

**పండ్లు, నట్స్..**

రాస్ప బెర్రీలు, బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. యాప్రికాట్స్ లేదా అంజీర్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అలాగే మెగ్నిషియం అధికంగా ఉండే బాదం పప్పు, జీడిపప్పు, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడి కాయ విత్తనాలు, బ్రెజిల్ నట్స్ ను తింటుండాలి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ కూడా ఉంటాయి. ఇవి వాపులను, నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. కనుక తలనొప్పి అధికంగా ఉన్నవారు మెడిసిన్లను వాడకుండా ఈ చిట్కాలను పాటిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే ఏం చేసినా తలనొప్పి తగ్గడం లేదు అనుకునేవారు డాక్టర్‌ను కలిస్తేనే మంచిది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...









సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కల్పించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారులి ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం తేవడం జరిగిందని తెలిపారు.

గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు.

కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, బుయ్యని మనోహర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు: ఎస్సై శ్రీనివాస్ గౌడ్



సత్యమేవ జయతే - మెదక్ మెదక్ : మండలంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇవాళ ఆయన మిన్ పూర్, యూసుఫ్ పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు రైతులు సహకరించాలని సూచించారు. ఎస్ వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# క్రిస్టియన్స్‌కు గుడ్ న్యూస్.. ఈస్టర్ ఫెస్టివల్‌కు ఎంఎంటీఎస్ ప్రత్యేక రైళ్లు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : క్రిస్టియన్లకు శుభవార్త. ఈ నెల 20వ తేదీన ఈస్టర్ ఫెస్టివల్ నేపథ్యంలో ఎంఎంటీఎస్ ప్రత్యేక రైళ్లను నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలోని కల్వరి టెంపుల్‌కు వెళ్లే వారు ఈ ప్రత్యేక రైళ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. 20వ తేదీన మొత్తం మూడు ఎంఎంటీఎస్ స్పెషల్ రైళ్లు అందుబాటులో ఉండనున్నారు. హైదరాబాద్ నుంచి లింగంపల్లి వెళ్లే ఎంఎంటీఎస్ రైలు.. 20వ తేదీన తెల్లవారుజామున 3.15 గంటలకు హైదరాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరి లింగంపల్లికి ఉదయం 4.05 గంటలకు చేరుకోనుంది. ఫలక్‌నుమా %-% లింగంపల్లి ఎంఎంటీఎస్ రైలు.. ఫలక్‌నుమాలో తెల్లవారుజామున 2.30 గంటలకు బయల్దేరి.. సికింద్రాబాద్‌కు 3.05 గంటలకు, లింగంపల్లికి ఉదయం 4 గంటల వరకు చేరుకోనుంది. లింగంపల్లి %-% ఫలక్‌నుమా రైలు లింగంపల్లిలో 2.50కి బయల్దేరి, సికింద్రాబాద్‌కు 3.30కి, ఫలక్‌నుమాకు ఉదయం 4.30 గంటలకు చేరుకోనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# అమర్నాథ్ యాత్రికులకు గాంధీ దవాఖానలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ జారీ



సత్యమేవ జయతే - అమర్నాథ్ అమర్నాథ్ : హిమాలయ పర్వతాల పై ఉన్న అమర్నాథ్ యాత్రకు వెళ్లే వారికి సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఏప్రిల్ 21వ తేదీ నుండి ప్రతి సోమ బుధ, శుక్ర వారాలలో ఉదయం 10:30 గంటలకు ప్రధాన భవనం, మొదటి అంతస్తులోని మెడికల్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ లో ఈ సర్టిఫికెట్ పొందవచ్చు. ఇందుకోసం దరఖాస్తుతో పాటు రక్త పరీక్షలు, చాతి ఎక్స్ రే, బ్లడ్ గ్రూపు పరీక్షల రిపోర్ట్ లను తీసుకుని రావాలని, 50 ఏళ్ల వయస్సు పైబడిన వాళ్లు తప్పనిసరిగా రెండు మోకాళ్ల ఎక్సరేలను తీసుకొని రావాలని అధికారులు తెలిపారు. సర్టిఫికెట్ల జారీ కోసం డీఎం నియమించిన వైద్యులు డాక్టర్ బి.కిరణ్ (ఆర్థోపెడిక్), డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి (కార్డియాలజీ), డాక్టర్ భానుప్రియ (పల్మానాలజీ), డాక్టర్ కృష్ణ నాయక్ (జనరల్ మెడిసిన్) వైద్యుల బృందం నియమించారని తెలిపారు. సర్టిఫికెట్ల జారీ పూర్తిగా ఉచితమని అధికారులు పేర్కొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌సిర్గాపూర్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, మాజీ సర్పంచ్ రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవరావు, నాయకులు పుండరీకం, రాజా గౌడ్, శంషుద్దీన్, నేనూర్ బాబా తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ:- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.





. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... గురువారం చేవెళ్ల పట్టణంలోని కే జి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సన్నాహక సమావేశం లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేద ప్రజలకు పారదర్శకంగా పంపిణీ చెయ్యాలని తెలియజేసారు. ఈ ప్రజాప్రభుత్వంలో ఆరు గ్యారంటీలలో భాగంగా అన్ని పథకాలను ముందుకు తీసుకు వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# హిమోఫిలియా జన్యు సంబంధమైన వ్యాధి

## ప్రపంచ హిమోఫీలియా దినోత్సవం సందర్భంగా







### జిల్లా వైద్యాధికారి వై వెంకట్ రావణ..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..... హిమోఫిలియా వ్యాధి ఒక జన్యు సంబంధమైన వ్యాధి అని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరవణ అన్నారు. గురువారం నాడు కొత్త గడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీని ప్రారంభించినారు. ఈ సందర్బంగా డాక్టర్ వై వెంకట్ రావణ మాట్లాడుతూ హిమోఫిలియా వ్యాధి ఒక జన్యు సంబంధమైనది. ఇది వంశపారంపర్యంగా సంక్రమించవచ్చు అని ఆయన అన్నారు.హిమోఫిలియా జబ్బు ఉన్న వారిలో రక్తం గడ్డకట్టే స్వభావం తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు.కాబట్టి గాయాలైనప్పుడు లేదా ప్రమాదాలు జరిగినప్పుడు అధికంగా రక్తస్రావం జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి హిమోఫెలియా కేసులను గుర్తించి సకాలములో వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య విద్య బోధించాలని, వ్యాధి లక్షణాలను గురించి వివరించాలన్నారు.

అంతేకాకుండా ప్రజలకు ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బ, ఎండ తీవ్రతల నుంచి రక్షణ గురించి వివరించాలని, ఎన్ సి డి కార్యక్రమము గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమములో డా. నిరోషా ఎన్ సి డి ప్రోగ్రా%శీ% అధికారిని, డా. బుచ్చిబాబు డిఐఓ,కొత్త గడి వైద్యాధికారిని,డాక్టర్ కృపాలత, డిప్యూటీ డెమో వి.శ్రీనివాసులు, మహేష్ , రేణు కుమార్ %ం% జయరాముడు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది తమ విధుల పట్ల నిబద్ధతో పని చేయాలి







## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్, ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ పై సిబ్బందికి శిక్షణ తరగతులు:

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సత్యమేవ జయతే: సంగారెడ్డిఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ వినియోగం గురించి జిల్లా పోలీసు స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, రెండవ రోజు శిక్షణలో భాగంగా ఈ రోజు తేది: 17.04.2025 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఈ శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలు, సస్పెక్ట్ చెక్ మరియు గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కూడా తమ విధులలో పూర్తి నిబద్ధతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమన తమ విధుల పట్ల శ్రద్ధవహించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్-ఇన్స్పెక్టర్ పింకీ కుమారి సిబ్బంది సేవలు అభినందనీయమని, జిల్లాలో ఎన్నో ఆస్తి సంబధిత నేరాలను, గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ ఆధారంగా గుర్తించడం జరిగిందిని, వీరి సేవలను అభినందించారు. ఈ రెండు రోజుల శిక్షణ తరగతులలో ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్ ఇన్స్పెక్టర్ పింకీ కుమారి, జయసింహ పిసి ప్యాకల్టీ గా సిబ్బందికి ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ నైపుణ్యత పై శిక్షణను ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలకీర్తన సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినాగల్ గిద్ద నాగల్ గిద్ధ మండల పరిధిలోని కొండనాయక తండ(ఎనక్ పల్లి) లో పండరీపూర్ అంబదాస్ మహారాజు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కాలకీర్తన సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం వారు పూజ కార్యక్రమాలు నిర్వహించి అంబాదాసు మహారాజు ఆశీర్వాదం తిసుకోవడం జరిగింది అలాగే మహారాజు మరియు గ్రామ %ం% తాండ పెద్దలు వారిని శాలువతో సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వారితో పాటు అంజి రెడ్డి పిఏసియస్ వైస్ చైర్మన్, పండరినాథ్ పాటిల్ మాజీ ఎంపిటిసి,మారుతి,అంజి రెడ్డి మాజీ సర్పంచ్,గణపతి, ఈశ్వరప్ప,అశోక్ రెడ్డి,అశోక్ మాజీ ఉప సర్పంచ్ మరియు తాండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా లో భారీ వర్షం....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం

జిల్లాలో పలుచోట్ల వడగండ్ల కూడ పడ్డాయి భారీ వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు చెట్లు కరెంటు స్తంభాలు కూడా విరిగిపడ్డాయి కొద్దిసేపు విద్యుత్తు అంతరాయం ఏర్పడింది..

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్నిజాంపేట్ మండలం,కంగ్టి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై ఈనెల 27 తేదీన వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ గురించి వారికి దిశా నిర్దేశం చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు నరసింహారెడ్డి,ఆంజనేయులు,మాజీ ఎంపీపి వెంకట్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీలు సాయి రెడ్డి, అంజిరెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారెడ్డి,మాజీ తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గురై 23 మేకలు మృతి



సత్యమేవజయతేబిజహీరాబాద్సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన బాలయ్య అనే వ్యక్తి నిరుపేద కుటుంబం రెక్క ఆడుతే కానీ డొక్కాడని పరిస్థితి మేకలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం రోజు మూడు గంటల(3: 30) నిమిషాల సమయంలో పొలాల వద్ద మేకలు మెప్పుకుంటూ ఉన్నాడు. అధిక గాలి దుమారంతో పాటు వర్షం రాగ పిడుగు పడి 23 మేకలు మృత్యువాత పడ్డాయి. సమాచారం తెలుసుకొని ఎమ్మార్వో తిరుమల రావు, ఆర్ ఐ రామారావు , ఎస్సై నరేష్, సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుడు బాలయ్య మేకలతోనే జీవనం కొనసాగిస్తున్నాను.23 మేకలు చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాను నాకు ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు




సత్యమేవజయతేబినారాయణఖేడ్
నారాయణాఖేడ్ మండలానికి చెందిన నమ్లిమెంట్ ప్రాథమిక పాఠశాలలో లక్ష్మయ్య సార్ (ప్రధానోపాధ్యాయులు)గా విధులు నిర్వహించిన ఉపాధ్యాయ పదవీ విరమణ సందర్భంగా నారాయణాఖేడ్ మున్సిపల్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ లో నిర్వహించిన అభినందన సభలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి హాజరై లక్ష్మయ్య సార్ కి ఉద్యోగ విరమణ అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, అశోక్ గౌడ్,సాయిలు సెట్, మరియు తదితరు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

## అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు యువ నాయకులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్సిర్గాపూర్ మండల పరిధిలోని చిన్న ముబారక్ పూర్ గ్రామ ఆప్తులు బస్వరాజ్ ఖేడ్ మున్సిపల్ లో వాటర్ సప్లై సూపర్వైజర్ గ విధులు నిర్వహిస్తు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు యువనేత సాగర్ శెట్కార్ అనంతరం వారి భౌతిక దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, అశోక్ పాటిల్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ బి రామ్ రెడ్డి రాజన్న,యాదవ రెడ్డి, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్లు, జైరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ముర్షిదాబాద్‌లో అల్లర్ల నేపథ్యంలో కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు!

ముర్షిదాబాద్‌లో అల్లర్లను అదుపు చేయడానికి కేంద్ర బలగాలను కొనసాగించాలని కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అల్లర్లపై హైకోర్టులో బెంగాల్ ప్రభుత్వం 34 పేజీల నివేదికను అందచేసింది. ముర్షిదాబాద్‌లో శుక్రవారం(ఏప్రిల్ 18) జాతీయ మానవ హక్కుల సంఘం బృందంతో పాటు గవర్నర్ ఆనందబోస్ పర్యటించనున్నారు.%ముర్షిదాబాద్‌లో అల్లర్లను అదుపు చేయడానికి కేంద్ర బలగాలను కొనసాగించాలని కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అల్లర్లపై హైకోర్టులో బెంగాల్ ప్రభుత్వం 34 పేజీల నివేదికను అందచేసింది. ముర్షిదాబాద్‌లో శు క్రవారం(ఏప్రిల్ 18) జాతీయ మానవ హక్కుల సంఘం బృందంతో పాటు గవర్నర్ ఆనందబోస్ పర్యటించనున్నారు.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో హింసపై కలకత్తా హైకోర్టులో విచారణ జరిగింది. అల్లర్లపై %చీఓూ% దర్యాప్తు చేయాలని బీజేపీ శాసనసభా పక్ష నేత వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అంతేకాకుండా ముర్షిదాబాద్‌తో పాటు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో కేంద్ర బలగాల కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. కేంద్ర బలగాలను కొనసాగించడానికి అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ముర్షిదాబాద్ అల్లర్లపై హైకోర్టుకు 34 పేజీల నివేదికను బెంగాల్ ప్రభుత్వం అందచేసింది.మరోవైపు ముర్షిదాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో జాతీయ మానవ హక్కుల సంఘం బృందం పర్యటిస్తోంది. అల్లర్ల బాధితులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. టూరు బృందం సభ్యులు. బెంగాల్‌లో హింస వెనుక బంగ్లాదేశ్ చొరబాటుదారుల హస్తముందని బీజేపీ ఆరోపిస్తోంది. హింసకు సంబంధించిన వీడియోలను బీజేపీ నేతలు హైకోర్టుకు సమర్పించారు.

మరోవైపు బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్ ముర్షిదాబాద్‌లో శుక్రవారం పర్యటిస్తారు. ముర్షిదాబాద్‌లో ప్రశాంత పరిస్థితులు నెలకొనడంపై హర్షం వ్యక్తం చేశారు ఆనందబోస్. అయితే ఇలాంటి సమయంలో ఎవరు కూడా ముర్షిదాబాద్ వెళ్లకపోతే బాగుంటుందన్నారు సీఎం మమత. తాను మాత్రం పరిస్థితి అంచనా వేయడానికి ముర్షిదాబాద్ వెళ్తునట్టు తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాల పహారా కొనసాగిస్తామని హైకోర్టుకు కేంద్రం వెల్లడించింది.ముర్షిదాబాద్ అల్లర్లపై హైకోర్టుకు బెంగాల్ ప్రభుత్వం నివేదికను అందచేసింది. శుక్రవారం వరకు ఇంటర్నెట్ సస్పెండ్ చేసినట్టు తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని వెల్లడించింది. అల్లర్లపై దర్యాప్తుకు సిట్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. అల్లర్లపై 60 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని , అల్లరిమూకలు ఇద్దరిని హత్య చేశారని నివేదికలో పేర్కొన్నారు. అల్లర్లను అదుపు చేయడానికి పోలీసులు కాల్పులు జరిపినట్టు బెంగాల్ ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆకస్మాత్తుగా 10 వేల మంది ర్యాలీ చేపట్టడంతో పరిస్థితి అదుపు తప్పిందని వివరించింది. కలకత్తా హైకోర్టు ముర్షిదాబాద్ అల్లర్లపై విచారణను ఏప్రిల్ 24వ తేదీకి వాయిదా వేసింది.బెంగాల్‌లో అల్లర్లను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చింది. మరోవైపు అల్లర్లు చెలరేగిన నార్త్ 24 పరగణ జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. కమిషనర్ మనోజ్ కుమార్ స్వయంగా వెళ్లి పరిస్థితిని అంచనా వేశారు. శుక్రవారం ప్రార్థనలు ప్రశాంతంగా జరుపుకోవాలని , అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముర్షిదాబాద్‌లో అల్లర్ల కారణంగా చాలామంది పొరుగున ఉన్న జారండ్‌కు పారిపోయారు. జార[illegible]ండ్ లోని పామూరులో జనం క్యాంప్‌ల్లో అష్టకష్టాలు పడుతున్నారు.

# ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ గారి, రాహుల్ గాంధీ గారి పేర్లను చార్జ్ షీట్లో నమోదు చేయడాన్ని ఖండిస్తూ నిరసనగా నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి గార్లు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల భారతదేశ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడి పేరుతో దేశం లో ఉన్న అనేక పార్టీ లను భయభ్రాంతులకు గురి చేసి బీజేపీ పార్టీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటే ఈ దేశం లో రాజకీయంగా మనుగడ ఉండదనే విషయం తెలిసి సోనియా గాంధీ రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని, మా నాయకుల జోలికి వస్తె వదిలే ప్రసక్తే లేదని అన్నారు.

ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి ఉందని, మీరు చేసే నీచమైన పనులకు, డ్రామలకు భయపడే వాళ్ళం కాదని ఈ సంధర్భంగా బిజేపి పార్టీనీ హెచ్చరించారు.

మోడీ గారు మతోన్మాద శక్తులతోటి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ గారు ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని, అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో,పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు రవీందర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మాజీ ఎంపీపీలు లలిత నర్సింగ్, శ్రీనివాస్ గౌడ్, రస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, నర్సాపూర్ మండల అధ్యక్షుడు మల్లేష్, లలిత నర్సింగ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషిద్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చర్ల సందీప్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్,మనిదిప్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,
మోహన్ దాస్ గౌడ్, శివ్వంపేట్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మన్నే శ్రీనివాస్, మల్లేష్ యాదవ్,మహేష్, సందీప్,నగేష్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు
## సమస్యలు సాధించే సంఘం పిఆర్టియు మాత్రమే రాష్ట్ర అధ్యక్షుడు

సత్యమేవజయతేబినారాయణఖేడ్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ (రూరల్) మండల శాఖ ఆధ్వర్యంలో పిఎస్‌హెచ్ఎమ్ నమ్లిమెట్ ఉపాధ్యాయు మూడ లక్ష్మయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు శివరాం నాయక్ అధ్యక్షతన కింగ్స్ ఫంక్షన్ హాల్ , నారాయణఖేడ్ లో జరిగింది. మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె. రాజు కార్యక్రమ వ్యాఖ్యాతలు, ప్రకాష్, శివభార్గవ్ లు అతిథులకు స్వాగతం పలికి వేదిక పైకి ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, విశిష్ట అతిథులుగా సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.మాణయ్య, ఆకుల ప్రభు, నారాయణఖేడ్, మనూర్, నాగలిగిద్ద మండల విద్యాధికారులు విశ్వనాథ్, రాజశేఖర్, మన్మధ కిషోర్, టిఎన్జిఓ నాయకులు చందా శ్రీనివాస్, అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవిసింగ్ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య మాట్లాడుతూ.మూడ లక్ష్మయ్య పాఠశాల విధినిర్వహణలో అంకితభావం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులని, పనిచేసిన ప్రతి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారని, సంఘ సభ్యులుగా నిబద్ధతతో సేవలందించారని, పదవీ విరమణ అనంతరం జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. విశ్రాంత జీవితంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సంఘానికి కూడ ఇతోధికంగా సేవలందించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభు మాట్లాడుతూ పిఆర్టియు సంఘ సభ్యులుగా నేడు పదవీ విరమణ పొందుతున్న మూడ లక్ష్మయ్య సేవలను ప్రస్తుతిస్తూ శేష జీవితం ప్రశాంతంగా సాగాలని అభిలషించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రసంగిస్తూ పాఠశాలలో విద్యార్థులకు అందించిన సేవలే సమాజంలో ఉపాధ్యాయులకు గుర్తింపు నిస్తాయని, బాల్య మిత్రుడు మూడ లక్ష్మయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాఠశాలల్లో సమయపాలన పాటించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రాథమిక పాఠశాల చిన్నారులకు ఓపికతో చదువు చెప్పి వారి ప్రగతికి బాటలు వేసారని అన్నారు. గత 35 ఏళ్లుగా సంఘ సభ్యులుగా సంఘ కార్యక్రమాల్లో పాల్గొని సంఘ పురోభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు.పిఆర్టియు టిఎస్ సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ గెలుపొందడం సంఘం పట్ల సభ్యులకు ఉన్న విశ్వాసమని, మరొక స్థానం కోల్పోవడం నిరాశ







కలిగించిందని చెపుతూ రానున్న రోజుల్లో సంఘ పక్షాన ఎమ్మెల్సీ సారథ్యంలో పెండింగ్ సమస్యల సాధనకు ప్రభుత్వాన్ని నిలదీయడానికి సన్నద్ధం కానున్నట్లు తెలిపారు

అనంతరం మూడ లక్ష్మయ్య దంపతులను మండల శాఖ, జిల్లా శాఖ, రాష్ట్ర సంఘ అధ్యక్షులు గుండు లక్ష్మణ్, నారాయణఖేడ్ డివిజన్ మండల శాఖలు, ఉపాధ్యాయులు, బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు శాలువా, గజమాల, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు.సన్మాన గ్రహీత మూడ లక్ష్మయ్య మాట్లాడుతూ తన 40 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితం తన కెంతో సంతృప్తి నిచ్చిందని, సంఘ నాయకులు, అధికారుల సహకారంతో విధులు సక్రమంగా నిర్వహించానని,సంఘ పజ్షాన ఇంత ఘన సన్మానం గావించినందుకు మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యన్.మల్లయ్య, మహేష్ కుమార్, మీర్ కిఫాయత్ అలీ,గుండు హన్మయ్య, సి.హెచ్.నర్సిములు, ప్రసన్నకుమార్, గణపతి, పుండ్లిక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేఘ్యానాయక్,
ఎ. పాండురంగారెడ్డి ,యాదవరెడ్డి, ధన్ సింగ్, సూర్యకాంత్, విజయేందర్ రెడ్డి, కె.మహేందర్, నారాయణఖేడ్ అర్బన్ అధ్యక్షులు భీంరావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, మనూర్ అధ్యక్షులు యస్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సర్దార్, నాగలిగిద్ద అధ్యక్షులు యస్.రమేశ్, ప్రధాన కార్యదర్శి నాగనాథ్, కల్హేర్ అధ్యక్షులు రాంమోహన్ రావు, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సిర్గాపూర్ అధ్యక్షులు నర్సింగ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నిజాంపేట అధ్యక్షులు జి. ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు తదిత

# ఇకపై ఫాస్ట్ ట్యాగ్‌కి గుడ్‌బై..

మే 1 నుండి భారతదేశంలో ఫాస్ట్ ట్యాగ్ పనిచేయదు, ఇప్పుడు ఈ కొత్త టెక్నాలజీతో టోల్ టాక్స్ వసూలు చేయడం జరుగుతుంది. ఫాస్ట్ ట్యాగ్ త్వరలో కనుమరుగు కాబోతోంది. దాని ప్లేస్‌లో %ఱూ% ఆధారిత %+చీూ% విధానం వస్తోంది. ఇది మే 1 నుంచి అమల్లోకి రాబోతోంది. అసలేంటి ఈ %+చీూ% విధానం? దీనివల్ల లాభమా? నష్టమా?%మే 1 నుండి, దేశంలోని జాతీయ రహదారులపై రోడ్డు ప్రయాణం మరింత సులభతరం కాబోతుంది. ఎందుకంటే కొత్త %ఱూ% ఆధారిత టోల్ వసూలు వ్యవస్థ ప్రారంభం కానుంది. దీంతో, %ఫీూూఖ్రం% కనుమరుగు కానుంది. వాస్తవానికి, గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (%+చీూ%) ఏప్రిల్ 1 నుండి ప్రారంభం కావాలని భావించారు., కానీ అది ఆలస్యం అయింది. ఇప్పుడు ఇది మే 1, 2025 నుండి అమలు చేసే అవకాశం ఉంది.

ఇక నుంచి హైవే ఎక్కితే.. మైవే అంటూ జాలీగా వెళ్లిపోవచ్చు. ఫాస్ట్ ట్యాగ్ పేరుతో టోల్‌గేట్ల దగ్గర పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. ఫాస్ట్ ట్యాగ్ విధానంలో ఒక వెహికల్‌కు టెక్నికల్ ప్రాబ్లమ్ వస్తే, ఆ ప్రభావంతో మిగిలిన వాహనాలు కూడా లేట్ అవుతుండడం చాలాసార్లు చూస్తున్నాం. ఇకపై టోల్‌గేట్ల దగ్గర వెహికల్‌ను ఆపాల్సిన అవసరమే లేదు. దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థ ఇకపై బంద్ కానుంది. %ఱూ% ఆధారిత టోల్



వసూళ్ల విధానం%ౌ+చీూ%ను ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో రోడ్డు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. దీంతో టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ జామ్‌లు కనిపించవు. త్వరలో ఇది అమల్లోకి రానుంది.ఈ మార్పు వాహనదారులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది. %+చీూ% అంటే గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది ఉపగ్రహాల ద్వారా వాహనాల స్థానాన్ని ట్రాక్ చేసి, ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజును లెక్కించేందుకు ఉపయోగించే టెక్నాలజీ. ఈ విధానంలో టోల్ ప్లాజా దగ్గర వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా, ఆటోమేటిక్‌గా టోల్ వసూళ్లు జరుగుతాయి.
జీపీఎస్ ఎయిడెడ్ జియో ఆగ్మెంటెడ్ నావిగేషన్ సిస్టమ్ ద్వారా వాహనం కచ్చితమైన స్థానాన్ని గుర్తిస్తారు. వాహనం ఎక్కడ నుంచి ఎక్కడ వరకు ప్రయాణించిందో, ఆ దూరాన్ని లెక్కగడతారు. ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజును లెక్కించి, వాహనదారుడు లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా డిజిటల్ వాలెట్ నుంచి ఆటోమేటిక్‌గా క్యాష్ కట్ అయ్యేలా చూస్తారు.

%+చీూ% విధానంలో టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ఆగాల్సిన అవసరం లేదు కాబట్టి, ట్రాఫిక్ రద్దీ తగ్గిపోతుంది. ప్రయాణించిన దూరం ఆధారంగా చార్జీలు పడతాయి కాబట్టి, తక్కువ దూరం ప్రయాణించే వాహనదారులకు తక్కువ చార్జీలు పడతాయి. ప్రస్తుతం, %+చీూ% వ్యవస్థను పలు జాతీయ రహదారులపై ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. కర్ణాటకలోని బెంగళూరు-మైసూరు జాతీయ రహదారి, హర్యానాలోని పానిపట్-హిసార్ జాతీయ రహదారిలో ఈ వ్యవస్థను అమలు చేస్తున్నారు. మే 1 నుంచి దేశవ్యాప్తంగా %+చీూ% వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మార్పు ద్వారా టోల్ ప్లాజాల దగ్గర వాహనాలు ఎదురుచూడక్కర్లేదు. దీంతో వాహనదారుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుంది.కొత్త వ్యవస్థ టోల్ బూత్‌లను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని తొలగించడమే కాకుండా, వినియోగదారులకు సౌకర్యవంతమైన చెల్లింపు ప్రక్రియలను కూడా అందిస్తుంది.

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియోల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్–డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అల వాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజ ృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగించడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్–స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమా కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమా కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.– శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు.

కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ.

టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

## విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

## ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?



సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.

# ముంబై మెరిసె.. సన్‌రైజర్స్‌కు ఐదో ఓటమి











ముంబై : సీజన్ ఆరంభంలో వరుస ఓటములతో సతమతమైన ముంబై ఇండియన్స్ క్రమంగా పుంజుకుంటున్నది. ఇటీవలే ఢిల్లీ క్యాపిటల్స్‌తో అనూహ్య విజయం సాధించిన ఆ జట్టు.. గురువారం సొంత వేదికపై సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)నూ చిత్తు చేసింది. వాంఖడేలో జరిగిన పోరులో హైదరాబాద్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి ఈ సీజన్‌లో మూడో విజయాన్ని నమోదు చేసింది. మొదట బౌలర్లు సమిష్టిగా రాణించి సన్‌రైజర్స్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేయగా బ్యాటర్లు వేగంగా ఆడి ఆ జట్టును గెలిపించారు. స్వల్ప లక్ష్యాన్ని ముంబై 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విల్ జాక్స్ (26 బంతుల్లో 36, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), రికెల్టన్ (23 బంతుల్లో 31, 5 ఫోర్లు) రాణించారు. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్.. 20 ఓవర్లలో 162/5కే పరిమితమైంది. అభిషేక్ శర్మ (28 బంతుల్లో 40, 7 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా క్లాసెన్ (38) ఫర్వాలేదనిపించాడు. జాక్స్ (2/14)తో పాటు ఎంఐ పేసర్లు హైదరాబాద్‌ను కట్టడిచేశారు. విల్ జాక్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్‌కు ఇది ఐదో ఓటమి కావడం గమనార్హం.

బ్యాటింగ్‌లో సన్‌రైజర్స్ తడబడ్డ పిచ్‌పై ముంబై మాత్రం అలవోకగా లక్ష్యాన్ని అందుకుంది. షమీ రెండో ఓవర్లోనే ఇంప్యాక్ట్ ప్లేయర్ రోహిత్ శర్మ (16 బంతుల్లో 26, 3 సిక్సర్లు) తనదైన ట్రేడ్‌మార్క్ సిక్సర్లతో అలరించాడు. కమిన్స్ ఓవర్‌లోనూ స్కేర్ లెగ్ మీదుగా సిక్స్ కొట్టిన హిట్‌మ్యాన్.. అదే ఓవర్లో ఐదో బంతికి హెడ్‌కు క్యాచ్ ఇచ్చాడు. మరో ఓపెనర్ రికెల్టన్ (31).. ఇషాన్ మలింగ బౌలింగ్‌లో వరుసగా మూడు బౌండరీలు బాదాడు. హర్షల్ 8వ ఓవర్లోనూ బ్యాక్‌టుబ్యాక్ బౌండరీలు కొట్టిన అతడు.. ఐదో బంతికి ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన సూర్యతో జతకలిసిన జాక్స్.. ముంబై ఛేదనను వేగవంతం చేశాడు. ఈ ఇద్దరూ ఓవర్‌కు 10 పరుగులకు తగ్గకుండా ఆడటంతో లక్ష్యం క్రమంగా కరిగిపోయింది. మూడో వికెట్‌కు 29 బంతుల్లోనే 52 రన్స్ జోడించిన వీరిని కమిన్స్ విడదీశాడు. సూర్యతో పాటు జాక్స్ కూడా కమిన్స్ బౌలింగ్‌లోనే పెవిలియన్ చేరినా ముంబై పెద్దగా ఇబ్బందిపడలేదు. ఆఖర్లో కెప్టెన్ హార్దిక్(21), నమన్ ధీర్(0) వెంటవెంటనే ఔటైనా..సాంట్నర్(0)తో కలిసి తిలక్‌వర్మ(21 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. కమిన్స్(3/26), మలింగ(2/36) ఆకట్టుకున్నారు.

**స్లో బ్యాటింగ్.. నో హిట్టింగ్..**

'ట్రావిషేక్'.. ఈ జోడీ పేరు చెబితేనే ప్రత్యర్థులకు దడ. ఇన్నింగ్స్ తొలి బంతి నుంచే విధ్వంస రచనను మొదలుపెట్టే ఈ జంట.. మందకొడి వాంఖడే పిచ్‌పై మాత్రం అంచనాలను అందుకోలేక చతికిలపడింది. వీలైనన్ని ఎక్కువ రన్స్ రాబట్టే పవర్ ప్లేలో.. హైదరాబాద్ చేసింది 46 పరుగులే. 8 ఓవర్ల దాకా క్రీజులో అభిషేక్, హెడ్ ఉన్నా స్కోరు వేగం పుంజుకోలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే విల్ జాక్స్ క్యాచ్ జారవిడవడంతో లైఫ్ లభించిన అభిషేక్.. చాహర్ ఐదో ఓవర్లో హ్యాట్రిక్ బౌండరీలతో అలరించాడు. కానీ మరో ఎండ్‌లో హెడ్ మాత్రం ముంబై బౌలర్లను ఎదుర్కోవడానికి తంటాలు పడ్డాడు. హార్దిక్ 8వ ఓవర్లో బంతినందుకుని.. అభిషేక్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ సెంచరీ మినహా చెత్తగా ఆడుతున్న ఇషాన్ కిషన్ (2) ఆటతీరు మారలేదు. హార్దిక్ 10వ ఓవర్లో 'నో బాల్' అండతో ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న హెడ్.. దానిని సద్వినియోగం చేసుకోలేదు. హెడ్ 12 ఓవర్ల పాటు క్రీజులో ఉన్నా అతడి ఆట సహజశైలికి భిన్నంగా సాగింది. 29 బంతుల్లో 28 పరుగులు చేసిన హెడ్‌ను జాక్స్ బోల్తా కొట్టించాడు. జాక్స్‌తో పాటు ముంబై పేసర్లు మధ్య ఓవర్లలో ఎస్ఆర్‌హెచ్‌ను కట్టడిచేశారు. నితీశ్ (19) మళ్లీ విఫలమవగా.. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన క్లాసెన్.. చాహర్ 18వ ఓవర్లో 6 (హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో ఇదే తొలి సిక్సర్), 4, 4, 6తో 21 రన్స్ రాబట్టాడు. ఆఖర్లో అనికేత్ (18 నాటౌట్) మెరుపులతో హైదరాబాద్ ఆ మాత్రం స్కోరైనా సాధించింది.

%సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్: 20 ఓవర్లలో 162/5 (అభిషేక్ 40, క్లాసెన్ 37, జాక్స్ 2/14, బుమ్రా 1/21)ముంబై: 18.1 ఓవర్లలో 166/6(జాక్స్ 36, రికల్టన్ 31, కమిన్స్ 3/26, మలింగ 2/36)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 6 | 5 | 1 | 10 | 0.74 |
| గుజరాత్ | 6 | 4 | 2 | 8 | 1.08 |
| బెంగళూరు | 6 | 4 | 2 | 8 | 0.67 |
| పంజాబ్ | 6 | 4 | 2 | 8 | 0.17 |
| లక్నో | 7 | 4 | 3 | 8 | 0.08 |
| కోల్‌కతా | 7 | 3 | 4 | 6 | 0.54 |
| ముంబై | 7 | 3 | 4 | 6 | 0.23 |
| రాజస్థాన్ | 7 | 2 | 5 | 4 | -0.71 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 7 | 2 | 5 | 4 | -1.27 |

నోట్: జ- జట్టు, మ్యా- మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్



## యుక్త వయస్సులోనే ఆ అవగాహన తప్పనిసరి..

# డబ్బు పొదుపు నేర్చుకోవాల్సిందే..!



సాధారణంగా ఆర్థిక అక్షరాస్యత విషయంలో భారతీయులు ఇతర దేశస్తులతో పోల్చి చూస్తే కొంత వెనుబడే ఉంటారు. ముఖ్యంగా ఆర్థిక విషయాల్లో ఇంట్లోని పిల్లలకు చెప్పకూడదని కోరుకుంటూ ఉంటారు. తాము పడే కష్టం పిల్లలు పడకూడదని వారికి ఏ విషయం తెలియకుండా వారు కోరుకున్నది వారు ముందు పెడుతూ ఉంటారు. అయితే ఇలా చేయడం చాలా తప్పని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా యుక్త వయస్సులో వారికి తల్లిదండ్రుల కష్టం తెలిస్తేనే ఖర్చు పెట్టే సమయంలో జాగ్రత్త పడతారని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఆర్థిక విషయాల్లో అవగాహన కల్పించుకోవడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. ఆ సూచనలు ఏంటో ఓ సారి తెలుసుకుందాం.

యుక్త వయస్సులో ఉన్న విద్యార్థులు వ్యక్తిగత వ్యయం విషయంలో చాలా జాగ్రత్త పడాలి. కాలేజీలకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు డబ్బు ఇస్తారు. ఆ డబ్బును ఇష్టానుసారం ఖర్చు పెట్టకుండా అవసరం మేర ఖర్చు పెట్టుకోవాలి. ఇలా చేయడం ద్వారా చిన్న వయస్సు నుంచే ఆర్థిక క్రమ శిక్షణ అలవాటు అవుతుంది. టీన్ ఏజ్‌లో విద్యార్థులకు ఇంటి ఖర్చులను చెప్పడం ద్వారా డబ్బు నిర్వహణ అనేది వారికి అలవాటు అవుతుంది. ముఖ్యంగా నెలవారీ ఖర్చులు, నిత్యావసరాల ఖర్చులతో ఇతర ఖర్చులను వారి ద్వారానే చేయించాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే మొత్తం ఖర్చులను వారితో ఖర్చు పెట్టనివ్వకుండా పొదుపునకు సంబంధించి ప్రాముఖ్యతను తెలియజేయడం ఉత్తమం. ముఖ్యంగా నెలవారీ ఖర్చులను ట్రాక్ చేయించడానికి వివిధ స్మార్ట్ ఫోన్స్ యాప్స్ ఉపయోగించడం ఉత్తమం.

విహారయాత్రలు, వినోదం, ఇతర కార్యకలాపాలపై వ్యయం చేసే ఖర్చులను తగ్గించుకోవాలి. కేవలం ఇంట్లో వాళ్లు ఇస్తున్నారని ఖర్చు చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే ఖర్చు చేయాలి. చిన్ని చిన్ని సరదాలకు పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టుకుడదని నిపుణులు సూచిస్తున్నారు.

ఇంట్లోని అవసరాలను అర్థం చేసుకుని చదువుకునే సమయం నుంచే సంపాదన మార్గం వైపు వెళ్లడం చాలా మంచిది. ముఖ్యంగా పార్ట్ టైమ్ ఉద్యోగాల ద్వారా సంపాదించుకుంటే డబ్బు విలువ తెలుస్తుంది. వివిధ ఫుడ్ డెలివరీ యాప్స్ ద్వారా డెలివరీ బాయ్‌గా పని చేయడం, లేదా ఇంటి వద్ద ట్యూషన్స్ చెప్పడం ద్వారా యువత రోజువారీ ఖర్చులకు డబ్బును సమకూర్చుకోవచ్చు.

# వ్యాపారం

## రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ఆహారాలను తీసుకెళ్లడం మర్చిపోవద్దు



కొంతమందికి ప్రయాణం అంటే ఎంతో ఇష్టం. అందుకే ప్రయాణం ఎంత దూరమైనా ఎంజాయ్ చేస్తారు. దూర ప్రయాణాలు అంత సులువు కాదు. ఎందుకంటే ఇన్ని రోజులు మనం తినే తిండి దగ్గర్నుంచి తాగే నీళ్ల వరకు అన్నీ బయటి నుంచి తీసుకోవాల్సిందే. ఇది మన ఆరోగ్యంపై రకరకాల ప్రభావాలను చూపుతుంది. ఇది అనేక సమస్యలకు దారి తీస్తుంది. మీరు మీ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకుంటే, మీ ప్రయాణం ఆహ్లాదకరంగా, ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

ప్రయాణానికి ముందు ఎక్కువసేపు నిల్వ ఉండే ఆహారాన్ని ప్యాక్ చేయండి. మీరు రైలు లేదా విమానంలో ప్రయాణించేటప్పుడు మీకు కావలసిన ఆహారాన్ని మీతో తీసుకెళ్లవచ్చు. ఇది ఆకలిగా ఉన్నప్పుడు తినవచ్చు. వీటిలో చపాతీ, మొక్కజొన్న రోటీ చాలా మంచి ఎంపికలు. ఈ రెండింటినీ 2-3 రోజులు అలాగే ఉంచవచ్చు. కార్న్ ఖడక్ రోటీని వారం రోజుల వరకు తినవచ్చు. అందుకే త్వరగా పాడవుతుందని భయపడాల్సిన పనిలేదు. సాధారణంగా పల్య లేదా చట్నీ తీసుకోవడం మీ సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ కాలం ఉండదు. అందుకే నీళ్లు కలపకుండా చట్నీ లేదా ఊరగాయ తయారు చేసి అల్పాహారంతో పాటు ఇతర స్నాక్స్ కూడా తీసుకోవచ్చు. ప్రయాణంలో ఇంట్లో వేయించిన స్నాక్స్ తినవచ్చు. కానీ అతిగా తినవద్దు. ప్రయాణ సమయంలో మంచిది కాదు. ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని ఎంచుకోవాలని గుర్తుంచుకోండి. మితంగా తినండి. వేయించిన ఆహారాన్ని ఇష్టపడే వారు బంగాళదుంపలకు బదులు అరటిపండు చిప్స్ తీసుకోవచ్చు. ఎందుకంటే ఇవి ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి. అయితే ఇంట్లోనే తయారు చేసుకుని తీసుకెళ్లడం మంచిది. మఖానా, వాల్‌నట్, బాదం, ద్రాక్ష, జీడిపప్పు వంటి వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, విత్తనాలను నెయ్యిలో కొద్దిగా ఉప్పు, కారం వేసి కొద్దిగా వేయించి తింటే చాలా రుచిగా ఉంటాయి. లేదా మీరు వాటిని అలాగే తీసుకోవచ్చు. ఇవి హెల్తీ ఫుడ్స్, జంక్ ఫుడ్ తినకుండా ఈ డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా మంచిది.

## ఇంగ్లండ్‌తో ఇదరగేశారు.. బంగ్లాతో సిరీస్‌కు మాయమయ్యారు.. లిస్టులో ఐదుగురు భారత ఆటగాళ్లు..



సెప్టెంబర్ 19 నుంచి చెన్నైలో భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 2-టెస్టుల సిరీస్ నిర్వహించనున్నారు. ఇటువంటి పరిస్థితిలో, సిరీస్ దృష్ట్యా ఇంకా ఆటగాళ్ల పేర్లను అధికారికంగా ప్రకటించలేదు. అయితే జట్టు నుంచి తొలగించే అవకాశం ఉన్న చాలా మంది భారతీయ ఆటగాళ్లు ఉన్నారు. 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించడం ద్వారా భారత్ 2024 సంవత్సరాన్ని అద్భుతంగా ప్రారంభించింది. భారత్-ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ సందర్భంగా భారత జట్టులో చాలా మార్పులు కనిపించగా, అందులో జట్టులోని కొందరు కీలక ఆటగాళ్లు గాయపడటంతో యువ ఆటగాళ్లకు కూడా అవకాశం కల్పించారు. ఇటువంటి పరిస్థితిలో రాబోయే భారత్-బంగ్లాదేశ్ సిరీస్‌ను దృష్టిలో ఉంచుకుంటే, బహుశా అలాంటి ఐదుగురు ఆటగాళ్ల పేర్లు తెరపైకి వస్తాయి. వీరిని భారత జట్టు నుంచి తొలగించవచ్చు. ఈ భారత ఆటగాళ్లు భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌కు దూరంగా ఉండవచ్చు.. ఆకాశ్‌దీప్ ఇంగ్లండ్‌తో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌లో మూడు అద్భుత వికెట్లు తీసిన భారత యువ బౌలర్ ఆకాశ్‌దీప్‌కు బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో తిరిగి రావడం చాలా కష్టం. కేఎస్ భరత్- ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎస్ భరత్‌ని జట్టులోకి తీసుకున్నారు. అయితే బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రత్యేక మార్కును వదలకపోవడం, రిషబ్ పంత్ పునరాగమనం తర్వాత బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు భారత జట్టులో కేఎస్ భరత్‌ను ఎంపిక చేయడం అంత సులభం కాదు.ోసం అనేక అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత, రజత్ పాటిదార్‌ను ఇంగ్లాండ్‌తో జరిగిన భారత టెస్ట్ జట్టులో చేర్చారు., అయితే చర్చలకు విరుద్ధంగా, రజత్ పాటిదార్ తన బ్యాట్‌తో అద్భుతాలు చేయలేకపోయాడు. ఇటువంటి పరిస్థితిలో, బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు నుంచి రజత్ పాటిదార్‌కు మార్గం చూపవచ్చు. 1. సర్ఫరాజ్ ఖాన్- దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన, సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, ఇంగ్లండ్‌తో జరిగిన భారత టెస్ట్ జట్టులో చేరిన సర్ఫరాజ్ ఖాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 3 మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో 200 పరుగులు చేశాడు. 3 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ కాలంలో సర్ఫరాజ్ సగటు 50. అయితే ఇంత అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో సర్ఫరాజ్‌ను భర్తీ చేయడం చాలా కష్టం. నిజానికి విరాట్ కోహ్లి లాంటి దిగ్గజ ఆటగాళ్లు తుది 11 మందిలో పునరాగమనం చేయనున్న నేపథ్యంలో సర్ఫరాజ్ ఖాన్ ముందున్న ప్రయాణం అంత సులువు కాదు.

# క్రీడలు

## విరాట్ కోహ్లి కోట్ల సంపాదనలో కీలక పాత్ర ఈమెదే.. ఎవరో తెలుసా?





ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌లలో విరాట్ కోహ్లి ఒకడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటి వరకు 80 సెంచరీలు సాధించాడు. 26 వేలకు పైగా పరుగులు కూడా చేశాడు. 16 ఏళ్ల తన కెరీర్‌లో, క్రికెట్‌లో విరాట్ తన బ్యాట్‌తో ఎన్నో రికార్డులను సాధించాడు. దీని ఆధారంగా 'కింగ్ కోహ్లీ' అయ్యాడు. విరాట్ విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌తో పాటు విజయవంతమైన వ్యాపారవేత్తగా మారాడు. అయితే, ఇందులో అతని సోదరి భావనా కోహ్లీకి హస్తం ఉందంట. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కోట్ల వ్యాపారాన్ని నిర్వహిస్తోన్న కోహ్లీ సోదరి..**

ప్రపంచంలోని అత్యంత ధనిక క్రికెటర్లలో టీమిండియా గ్రేట్ బ్యాట్స్‌మెన్ విరాట్ కూడా ఉన్నాడు. నివేదిక ప్రకారం, కోహ్లి మొత్తం నికర విలువ రూ. 1000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌తో పాటు, అతను తన వ్యాపారం నుంచి కూడా సంపాదిస్తున్నాడు. అతను 2012 సంవత్సరంలో ప్రారంభించాడు. దీని ప్రస్తుత నికర విలువ రూ. 112 కోట్లు. దీని కింద, అతను కమ్యూన్,8నడుపుతున్నాడు.

one 8 అనేది కమ్యూన్ అనేది ఒక రెస్టారెంట్ చైన్. అయితే, one 8 సెలెక్ట్ అనేది ఆన్‌లైన్ ఫార్మల్ షూ బ్రాండ్. ఈ వ్యాపారాలన్నింటినీ అతని సోదరీమణులు భావన, వికాస్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. DNAనివేదిక ప్రకారం, అతని సోదరి వన్8 సెలెక్ట్‌లో కీలక సభ్యురాలు. దాని విజయంలో పెద్ద సహకారం ఉంది. Tracxn ప్రకారం, ఈ బ్రాండ్ వార్షిక ఆదాయం రూ. 7 కోట్లుగా నిలిచింది.

**విరాట్, భావన మధ్య ప్రత్యేక బంధం..**

విరాట్ కోహ్లీ తన కుటుంబంలో చిన్నవాడు. అతని సోదరి భావనాతో చాలా ప్రత్యేకమైన బంధాన్ని కలిగి ఉన్నాడు. వీరిద్దరి మధ్య సోదర ప్రేమ సోషల్ మీడియాలో కనిపిస్తోంది. తన సోదరుడిని ప్రశంసిస్తూ భావన చాలాసార్లు పోస్ట్ చేసింది. రక్షాబంధన్ నాడు విరాట్‌తో కలిసి ఉన్న ఫొటోను పోస్ట్ చేశాడు. అతని పుట్టినరోజున కూడా, చిన్ననాటి ఫొటోలతో ఓ పోస్ట్ రాసుకొచ్చింది.

భావన ఎప్పుడూ విరాట్‌కు పెద్ద సపోర్ట్ సిస్టమ్. తండ్రి మరణానంతరం విరాట్ బాగోగులు చూసుకుంది. భావన హన్స్‌రాజ్ మోడల్ స్కూల్ నుంచి చదువుకుంది. దౌలత్ రామ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ఆమె వ్యాపారవేత్త సంజయ్ ధింగ్రాను వివాహం చేసుకుంది.